Rd.eg No. H 18

విడి ప్రతి 0-30 పై.

21-3-69 శుక్రవారం

బి ఇ కె ర్
బాల్‌బేరింగు
డీసెలు ఆయిల్ ఇంజన్లు
(షరతులులేని గ్యారంటీ)
వివరములకు:-
భవాని ఇండస్ట్రియల్ కార్పొరేషన్
రంగనాయకులపేట – నెల్లూరు.
Phone: 459 Ex.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 41 ★ సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ★ సంచిక 12

19-3-69
బుధవారము నుండి
నెల్లూరు శ్రీ లీలామహల్ లో
Thunder Ball
(థండర్‌బాల్)
కలర్ – సినిమాస్కోప్
జేమ్సుబాండు గూఢచారి చిత్రం

ఎవరిగొడవ వారిది!

## హైదరాబాదులో నెల్లూరు జిల్లా రాజకీయాలు

ఎవరి గొడవ వారిదిగావుంది. అక్కడ హైదరాబాదులో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి రాజకీయమైన చావుబ్రతుకుల్లో దిక్కుతోచక దిగులుపడి కుప్పకూలిపోయి కూర్చొనివుంటే; ఇక్కడ–నీ చావు నీది, మా సంగతిముందు చూడమన్నట్లు మన నాయకులు జిల్లా రాజకీయాలను, జి. ప. వ్యవహారాలను కట్టకట్టుకొనిపోయి దుంపతెంచి వచ్చినట్లున్నారు.

జి. ప. లో 'ఊస్టింగులు–పోస్టింగుల' బాధ సహించ రానిదిగా వున్నదని ఎం. ఎల్. ఏ. లు, ఎం. ఎల్. సి. లు కలసి పంచాయతీరాజ్యం మంత్రికి ఒక నివేదిక సమర్పించారు; అది తెలిసి జి. ప. ఛేర్మెన్ మందిమార్బలంతో పరుగెత్తి సంజాయిషీ చెప్పుకొని వచ్చారు.

ఇటీవల స్తబ్దుగా, చప్పగా వుండిన జిల్లా రాజకీయాలు ఈ వారంలో గుప్పమని మండాయి. జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ మేనకూరు గోపాలకృష్ణారెడ్డి వారంరోజుల పాటు హైదరాబాదులో మకాంవేసి, అందరినీ సమీకరించుకొని, చంద్రశేఖరరెడ్డిగారి జి. ప. పాలనమీద వ్యతిరేకంగానే దండయాత్ర జరిపారు. బదలీలు, పోస్టింగులు, ఊస్టింగులనుగూర్చి వివరంగా ఒక నివేదిక యిచ్చి, విచారణ జరిపించి, ఈ 'అక్రమాల'ను అరికట్టవలసిందిగా కోరారట. విచారణకు ఒక అధికారిని నియమించినట్లు పంచాయతీరాజ్ మంత్రిగారు చెప్పారని ఆ వర్గీయులవల్ల తెలుస్తున్నది.

ఈ నివేదికలో శాసనసభ్యులు వేమారెడ్డి వెంకురెడ్డి, వేమారెడ్డి రామచంద్రారెడ్డి, ధనెంకుల నరసింహం, కాటూరు నారాయణస్వామి, పెళ్ళకూరు రామచంద్రారెడ్డి, ఒరేపల్లి వెంకటసుబ్బయ్య, దాగంటి రోశయ్యనాయుడుగార్లు; శాసనమండలి సభ్యులు వి. వి. వి. ఆర్. కె.

— తరువ 8 వ పేజీలో





సరిజోడ్డీలు!

ఎమ్మిగనూరు చేనేత సహకార వస్త్ర
విక్రయశాల - ట్రంకురోడ్డు–నెల్లూరు.
23-3-69 తేది నుండి 30-3-69 తేది వరకు
15-వ అఖిల భారత చేనేత వారోత్సవ సందర్భమున
రూపాయకు 10 పైసలు రిబేటు ఇవ్వబడును.
బెడ్‌షీట్లు, లుంగీలు, పంచెలు, చీరెలు అన్నియు నాణ్యమైన నేతకలవని ప్రఖ్యాతిగాంచినవి. ఈ సందర్భమున ఆదివారముకూడ అంగడి వుండును.

## కాంగ్రెస్‌వాదుల ఆలోచనలు– వీధుల్లో, గ్రామాల్లో పరిస్థితులు

సౌమ్యనామ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ సౌమ్యంగా సాగిపోతుందని ఆశించుదాము. సూచనలుమాత్రమలా కనిపించడంలేదు.

రాజకీయ నాయకులందరూ ఏమి చెప్పినప్పటికీ, తెలంగాణాలో, ముఖ్యంగా కరీంనగర్, వరంగలు, మహబూబ్‌నగర్, నిజామాబాదు జిల్లాల్లో, ప్రత్యేకరాష్ట్రవాదం బలపడుతున్నది. నిజానికి ఈ ప్రాంతానికి చెందిన ఏ రాజకీయనాయకుడికికూడా తమ నియోజకవర్గానికి వెళ్ళి ప్రజల నెదుర్కొనే శక్తి, ఆత్మవిశ్వాసంలేదు హైదరాబాదులో పోలీసు బందోబస్తుమధ్య కూర్చొని పత్రికా ప్రకటనలు చేయడం తప్ప. వారిధోరణిచూస్తే ఏదో విధంగా రోజులు గడిస్తేసరి, అంతా సమసిపోతుందిలేనని కాలక్షేపం చేస్తున్నట్లుగావుంది.

మీరంతా ప్రజలవద్దకువెళ్లి, తెలంగాణా హామీలను పూర్తిగా అమలుచేస్తామని, తెలంగాణా అభ్యున్నతికి నిర్విరామకృషి జరుగుతుందని నచ్చచెప్పండని ముఖ్యమంత్రి క్రితం ఆదివారంనాడు, తెలంగాణా కాంగ్రెస్ శాసనసభ్యులను పిలచిచెప్పారు. చాలామంది తలలూపారనుకోండి, కాని ఆ పనిమాత్రం మమ్మల్నిప్పుడు చేయమనకండని గుండె నిబ్బరం చేసుకొని చెప్పినవారు లేకపోలేదు.

మా హైదరాబాదు విలేఖరి

నిజానికి ఈ సమావేశమే చిత్రంగా జరిగింది. ఆరోజున 11 గంటలకు తామంతా సమావేశమై తమ కార్యక్రమమేమిటో నిర్ణయించుకోవాలని అచ్యుతరెడ్డి, చొక్కారావు ప్రభృతులు అనుకున్నారు. ఆ విషయంతెలిసిన ముఖ్యమంత్రి తామే ఉదయం 10 గంటలకు సమావేశం ఏర్పాటుచేస్తూ ఆహ్వానం పంపారట.

ఈ సమావేశంలో ముఖ్యమంత్రిని రాజీనామా పెట్టమని స్పష్టంగా అడిగినవారు లేరుకాని ఏ పాపమెరుగని సీతమ్మగారు అతివులపాలైనట్లు ఈ నాటి తెలంగాణా అసంతృప్తికి, ముఖ్యమంత్రి బ్రహ్మానంద రెడ్డిగారు బాధ్యత వహించక తప్పదని సూచించినవారు లేకపోలేదు. తెలంగాణా మంత్రులు రాజీనామా చేయాలని జి. సంజీవరెడ్డి కోరితే, ఏ మంత్రి రాజీనామా పెట్టనక్కరలేదని పి. నర్సారెడ్డి చెప్పారు.

శాసనసభ సమావేశంమూలంగా తేలిన అంశాలు రెండు: ఒకటి, కుమార్ లలిత్ నివేదిక ప్రకారం తెలంగాణా అదనపు నిలవలు రూ. 42 కోట్లుగా తేలినప్పటికి, తెలంగాణా ప్రాంతీయసం

— తరువ 8 వ పేజీలో



## మంత్రి లక్ష్మణ్ బాపూజీ రాజీనామా ఇచ్చాడా?

సమాచార మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ క్రొత్తనినాదాన్ని చేపట్టి, ఛలో ఢిల్లీ అంటూ విమానం ఎక్కారు. నాగాలాండ్‌వలె తెలంగాణాకుకూడా ప్రత్యేక స్వతంత్ర ప్రతిపత్తి కావాలని కోరుతూ, కేంద్ర నాయకులతో చర్చలకై ఢిల్లీకి పోయారు. ప్రాంతీయ సంఘాధ్యక్షుడు శ్రీ చొక్కారావుకూడా మంత్రివెంట తరిలారు.

లక్ష్మణ్ బాపూజీ మంత్రిత్వానికి రాజీనామాయిచ్చి ఈక్రొత్త నినాదాన్ని చేపట్టారని అన్నారు. విచారిస్తే రాజీనామాలేదు గీజానామాలేదు అని తెలిసింది. మంత్రి వర్గ నిర్ణయమేమీ లేకుండా, రాజీనామా చేయకుండా, తెలంగాణా స్వతంత్ర ప్రతిపత్తిని కోరడం, ఢిల్లీకి పోవడం ఎట్లాసాధ్యం అంటే: సాధ్యమే అయింది. లక్ష్మణ్ బాపూజీ ముఖ్యమంత్రికిచెప్పే పోయారంటారు. అది ఎంతవరకు నిజమో మరి! కొండా లక్ష్మణ్‌గారు తెలంగాణాలోని వాతావరణాన్నిబట్టి నడచుకో దలచినట్లున్నది: అందుకే ఈనినాదం! కొండాలక్ష్మణ్ అనుసరించిన వైఖరి ఆంధ్ర ప్రభుత్వాన్ని, తెలంగాణా మంత్రులను ఇరుకున పెట్టడంకాదా? దీని పరిణామం ఏ విధంగా వుంటబోతుంది? ●●

ALLWYN REFRIGERATORS

| King Frige | Queen Frige | Snow Frige | Mini Frige |
|---|---|---|---|
| 9 C. F. T. | 7 C. F. T. | 5 C. F. T. | 3, 5. C. F. T. |

Readily Available

HIRE PURCHASE WITH BANKS

in 10 to 36 monthly instalments

will also be arranged.

CONTACT

SUBODH AGENCIES

6 A. C. BUILDINGS,

(Phone: 449)

TRUNK ROAD - NELLORE

Authorised Dealers for Allwyn Refregirators

—: For the districts of :—

NELLORE, CUDDAPAH, KURNOOL

and TIRUPATHI TOWN.

